నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 26, జనవరి 2025 పేజీలు - 8

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి





***నల్గొండ జిల్లా బ్యూరో***

శుక్రవారం మంత్రి మున్సిపాలిటీలోని మున్సిపల్ కౌన్సిల్ నూతన నూతన సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. శుక్రవారం గౌరవ రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ మంత్రి నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్‌ను ప్రారంభించారు. తదుపరి బిటిఎస్ శ్రీనివాస్ కాలనీలో అంబేద్కర్ భవన్‌లో నూతనంగా నిర్మించిన గదులు ప్రారంభించారు. ప్రభుత్వ హాస్పిటల్లో పలు సమస్యలను తెలుసుకొని హాస్పిటల్‌లోని ఎమర్జెన్సీ స్టెబిలైజేషన్ రూమ్, కంప్రెషన్ లొకేషన్ మేనేజ్మెంట్ సెంటర్ రూమ్ ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్లోని ఇందిరమ్మ శ్రీ శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి వారంలో 36 కోట్లతో నూతన కలెక్టరేట్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# 1 కోటి 6 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన 287 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఒక కోటి ఆరు లక్షల రూపాయలను ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి శనివారం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని, ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదలో ఉన్నప్పుడు, అనారోగ్యాల పాలైనప్పుడు ఎంతో ఉపయోగపడతాయన్నారు. మిగతా 2లో

# వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

## వంద రోజుల్లో బిట్ మార్కెట్ సబ్ స్టేషన్ పూర్తి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

రానున్న వేసవిలో నల్గొండ పట్టణానికి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఫీడర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ పట్టణానికి విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డిమాండ్‌కు తగ్గ సరఫరాను ఇస్తున్నామని తెలిపారు. శనివారం అయన నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. వేసవికాలంలో పట్టణంలో విద్యుత్‌కు ఎంతో డిమాండ్ ఉంటుందని, ఇక్కడ ప్రజలు ఏసీలు, ఫ్యాన్లు వంటివి లేకుండా ఉండలేని పరిస్థితిని అందువల్ల వీలైనంత ఎక్కువ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం 100 రోజుల్లో బిటి మార్కెట్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను పూర్తి చేయడం పట్ల ఆయన విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ఈ సబ్ స్టేషన్‌తో పాటు, మునుగోడు రోడ్డు, దేవరకొండ రోడ్డు, పానగల్ సావర్కర్ శివాజీ నగర్ లో విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు చేస్తే ఇక నల్గొండ పట్టణానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్‌ను అందించవచ్చని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్‌ను నీళ్లతో నింపి కాలువల ద్వారా నీరు అందిస్తున్నందున ఆ ప్రాంతంలో విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవికాలంలో పట్టణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఫీడర్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది తమ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సంవత్సరకాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేయించి తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు. 11 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 11 నీటి ట్యాంకులను నిర్మించడం జరుగుతున్నదని, వచ్చే ఏప్రిల్ నుండి ప్రతి ఇంటికి ప్రతిరోజు కృష్ణ తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీటితోపాటు, అదనంగా 109 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టనున్నామని, ఇందుకు వారం రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. ఆదివారంతో మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగియనున్నప్పటికీ జిల్లా కలెక్టర్, అధికారులు అలాగే ప్రస్తుత కౌన్సిల్ సభ్యులు అందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా మిగతా 2లో

# ఆలయంలో వైభవంగా ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని శనివారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు, వేదపండితుల, వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులుతెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కరరావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 29,09,312.

# నేరాన్ని ద్వేషించు నేరస్తుడిని కాదు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నేరాన్ని ద్వేషించాలి తప్ప నేరస్తుడిని కాదని హుజూర్‌నగర్ ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక సబ్‌జైలు నందు న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. జైలులో ఉన్న ఖైదీలకు విద్య,వైద్య, భోజన వసతి సదుపాయాలు ఉంటాయని అవి సక్రమంగా ఖైదీలకు చేరకపోతే వెంటనే స్థానిక న్యాయమూర్తి దృష్టికి తీసుక వెళ్లాలని ఆయన ఖైదీలకు సూచించారు. కేసు విచారణ సమయంలో జైలులో ఉన్న ఖైదీలను పోలీస్ ఎస్కార్ట్‌తో కోర్టు హజరు పర్చవలసి ఉంటుందని దాన్ని విస్మరించ వద్దని ఆయన జైలు అధికారులను కోరారు. జైలులో 90 రోజులకు మించి నిర్బంధంలో ఉన్నట్లయితే ఆ కేసు దర్యాప్తు సంస్థలు తమ దర్యాప్తును పూర్తిచేసి ఛార్జిషీట్ న్యాయస్థానంలో దాఖలు చేసినట్లయితే అట్టి ఖైదీలు నేరంతో సంబంధం లేకుండా బెయిల్ పొందడానికి అర్హులన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేని ఖైదీలకు న్యాయసేవా అధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. తప్పులు చేసి జైలుకు రావడం విచాకరమని ఈ పరిణామాలతో కుటుంబం చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా పనిచేసే ముందు విచక్షణతో ఆలోచించాలని ఆవేశాన్ని తగ్గించు కోవాలని ఆయన ఖైదీలకు సూచించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో హుజూర్‌నగ ర్,కోదా బార్ అసోసియేషన్ సభ్యులు ప్రదీప్తి,దీపిక, హేమలత, దుర్గా, శిల్ప, క్రాంతి,యాదగిరి, నగేష్ రాథోడ్, అంజయ్య, హుస్సేన్, రమణారెడ్డి, వెంకటరెడ్డి,రామలక్ష్మారెడ్డి, నాగేశ్వరరావు,రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటాచలం, శ్రీధర్, నాగరాజు, నాగూర్‌భాష,జైలు సూపరిండెంట్ మంగ్తానాయక్, జైలు వార్డర్ సీతారామచంద్రరావు, న్యాయశాఖ, న్యాయసేవా అధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సూర్య



### కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేస్తున్న

# వేదిరే బ్రదర్స్ సేవలు మరువలేనివి

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ తల్లి వేదిరే పూలమ్మ ఫౌండేషన్ పేరుతో చేస్తున్న వేదిరే బ్రదర్స్ సేవలు మరువలేనివి అని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా శాసన మండలి నిధులతో నూతనంగా నిర్మితమవుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణంను పర్యవేక్షించారు. అనంతరం స్కూల్‌లో 140 ట్రాక్టర్ల మట్టిని గ్రౌండ్ లో పోయించి సువిశాల క్రీడా మైదానం ఏర్పాటు అభినందనీయం అని వేదిరె బ్రదర్స్ సేవలను కొనియాడారు. రూ.3 లక్షల వ్యయంతో స్టేజితో వేదిరే పూలమ్మా కలవేదిక ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెదిరె విజేందర్ రెడ్డి, హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ వెంకట్ నారాయణ, స్కూల్ టీచింగ్ సిబ్బంది, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జీడిమడ్ల యాదయ్య, మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య, మొగుదాల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరొక అవకాశం ఇవ్వండి మీ తరుపున శాసనమండలిలో గొంతుకని అవుతా

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మరొక అవకాశం ఇవ్వండి మీ పక్షాన నిలబడి శాసన మండలిలో గొంతుకని అవుతానని ఉపాధ్యాయ ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉపాధ్యయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మునుగోడు, కొంపల్లి, పలివేల, బోడంగిపర్తి మహాత్మ జ్యోతిరావు బాలుర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసెంబ్లీకి హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. కొంపల్లిలో పాఠశాల వాతావరణం చాలా బాగా ఉందని, నా నియోజకవర్గ నిధుల నుండి 23 లక్షలతో తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అతి త్వరలోనే ప్రారంభోత్సవం చేసి విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా చూస్తానని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని అన్ని రంగాల్లో ఎదగాలని భవిష్యత్తులో మంచి స్థితిలోకి రావాలంటే సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెండవ సారి కూడా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నేను బరిలో ఉన్నానని మొదటిసారి లాగానే రెండవసారి కూడా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే ఉపాధ్యాయ రంగానికి నేను ఉపయోగపడతానని ఎలాంటి వ్యాపకాలు లేకుండా ఉపాధ్యాయుల కోసమే పని చేస్తున్నానని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో విద్యారంగంపై నేను ప్రస్తావించిన అంశాలను ఒక పుస్తకా రూపంలో కూడా ఉంచడం జరిగిందని, ఆ పుస్తకాన్ని ప్రతి ఉపాధ్యా యులు చదవాలని కోరారు.ఆయన వెంట జిల్లా కార్యదర్శి గేర నరసింహ, మునుగోడు మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాములు పెరిక నరసింహ, బోడంగిపర్తి పాఠశాల బాలురు ప్రిన్సిపాల్ రామకృష్ణ ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఆటల పోటీలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కొండూరు అంగన్వాడి కేంద్రంలో 26 జనవరి సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. రన్నింగ్ పోటీ, కుర్చీల ఆట, కప్పగంతులు, ఆడించడం జరిగింది. చిన్నారులు సరదా -సరదాగా ముద్దు -ముద్దుగా ఆటల పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యశోద, అంగన్వాడీ టీచర్ శోభ, చిన్నారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన





మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరు చేసిన ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో గార్లపాటి సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి విద్యాసాగర్ రెడ్డి, గాటపడి శ్రీనివాస్ రెడ్డి, వెల్దండి బిక్షం రెడ్డి, సబ్బు రవీందర్ రెడ్డి, కాంతారావు, చింతకుంట్ల ముత్తారెడ్డి, కిషన్ రావు, నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

మండల పరిధిలోని భీఖ్య తండా గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు,



కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి మంజూరు చేసిన ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1 కోటి 6 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఎర్రని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య పలువురు కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

(మొదటిపేజీ తరువాయి)

సేవలందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సేవలందించేందుకుగాను బీట్ మార్కెట్లో 33/11 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, అందులో అవసరమైన అన్ని రకాల సామాగ్రిని ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి, ఎస్.ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మంచి పనులు చేసే నాయకులు ప్రజల హృదయాల్లో ఉంటారు

### – మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ నందు గల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట చౌటుప్పల శాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో గాంధీ విజ్ఞాన సదస్సు పురపాలక సంఘ పాలకవర్గ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు చౌటుప్పల్ పురపాలిక సంఘ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోపూజ కార్యక్రమం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ఆర్గానిక్ స్టాల్స్ ను సందర్శించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టినందుకు వారిని అభినందించారు. ప్రతి నిమిషం నియోజకవర్గ అభివృద్ధి వైపు ఆలోచిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల రేయంబవలు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం నియోజకవర్గ అభివృద్ధిని అభివృద్ధి పథంలో ఉంచాలన్న ద్యేయమే లక్ష్యమని అన్నారు. ఈ సదస్సులో చిన్నారులు ప్రదర్శించిన మల్కం క్రీడను నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నడూ ఇలాంటి క్రీడను చూడలేదని చిన్నారులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి చోట కల్తీతో ముడిపడి ఉందని ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రకృతి సహజమైన స్టాళ్లను చేపట్టినందుకు వారిని అభినందించారు. రోజు తినే ఆహారంలో రసాయనలతో కూడుకొని ఉందని అన్నారు. సేంద్రియమైన పద్ధతిలో ఆహారాన్ని తీసుకోవడం పట్ల 90% జబ్బులు బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు. పురపాలిక పాలకవర్గ ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లను అభినందించారు. ఈ ప్రాంతంలో కాలుష్యం ఎక్కువగా ఉందని అన్నారు. ఆస్తులు డబ్బులు అంతస్తులు కాదు ముఖ్యం ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. పరిశ్రమల ద్వారా లబ్ధి చేకూరినప్పటికీ వారు మనకు హాని చేస్తున్నారని తెలిపారు. నాడు తాతలు ముత్తాతలు సిమెంటు రోడ్లపై నడవలేదని, మట్టి రోడ్లపై నడిచి 100 సంవత్సరాలు జీవించారని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజల కోసం వారికి పదవి ముఖ్యం కాదు పదవంటే కిరీటం కాదు పదవి అంటే బాధ్యత అని తెలిపారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఫోటోలు ఫ్లెక్సీ లలో ఉండడం కాదు ప్రజల గుండెల్లో ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.వారి రాజీనామాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగిందని గుర్తుచేశారు. పదవులు, డబ్బులు కాకుండా మంచి ఆలోచనలతో నిజాయితీగా మన ముందుకు వెళ్తే పదవులే మన వెంట వస్తాయని తెలిపారు. ఏదేమైనప్పటికీ రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గంను ప్రథమ స్థానం నిలబెడతానని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు సరైన విద్యా విధానం లేకపోవడం పట్ల ప్రైవేటు పాఠశాలల్లో మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో త్రాగునీటి సమస్య, రోడ్లు,కరెంటు పట్ల ఎండాకాలం దగ్గర్లోనే ఉంది కావున ముందు ఆలోచనతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్జునుడు చేప కన్నును చేసినట్టు వారు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి దిశగా ఉన్నట్లుగా అన్నారు. అనంతరం పురపాలిక సంఘ పాలకవర్గాన్ని సన్మానించారు. జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు గున్నాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,కేవీబీ కృష్ణ రావు, ఆయా వార్డు కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, సుర్వి నరసింహ, బోయ దేవేందర్, మొగుదాల రమేష్, మురళి, పెద్దగొని రమేష్, రాచకొండ భార్గవ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల మండల శాఖ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, శ్రీలత,బొబ్బిలి సంధ్య నాయకులు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# శివయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన నాయకులు



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ 6వ వార్డుకి చెందిన కోణాల శివయ్య గుండెపోటు కారణంగా మరణించారని తెలిసి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపించిన లిమాజీ ఎడమ కాల్వ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఘట్టం రమణయ్య, కాకునూరు చిన్నారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో పతాకవిష్కరణ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా పతాకవిష్కరణ కలదని పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు గౌడ్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిధిగా సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ చేతుల మీదుగా జెండా పతాకావిష్కరణ జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మండల, పట్టణ, జిల్లా, రాష్ట్ర నాయకులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార వర్తక వాణిజ్య సంఘాల నాయకులు, కుల సంఘాల అనుబంధ నాయకులు, పట్టణ కమిటి సభ్యులు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, వార్డు కమిటి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ఎన్నిక



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలో బొమ్మలరామారం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఎడ్జర్ల భూపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై పెట్టిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహి స్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఈటబోయిన బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా జూపల్లి బాలకృష్ణ, కోశాధికారిగా వడ్లకొండ అనిల్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మల్లయ్య, ఎల్లబోయిన శ్రీహరి, బేతాల శ్రీనివాస్,దాసరి కృష్ణారెడ్డి, పోలగొని కర్ణాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిలర్ల పాత్ర కీలకమైనది

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి అభివృద్ధిలో కౌన్సిలర్ల పాత్ర కీలకమైనదని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసి ఆత్మీయ సన్మాన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు.కౌన్సిలర్లు పదవీకాలం చేపట్టిన నాటి నుండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అన్ని వార్డులలో సమర్ధవంతంగా గత పాలకవర్గం కంటే మెరుగ్గా పనులు చేయడం పట్ల కొనియాడారు.కౌన్సిలర్‌గా తన పదవీకాలంలో ఎంతో సంతృప్తినిచ్చిందన్నారుర. అనంతరం కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు కోరారు.శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్రం, ఎన్ఎఎస్‌యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి ఓటర్లను పెంచుటలో భారత ఎన్నికల సంఘం విజయవంతమైనదన్నారు.రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు ఎస్.సునంద మాట్లాడుతూ ప్రజాస్వామ్య విజయానికి ఓటు హక్కు ఒక మైలురాయి అని,ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు.ఎలాంటి ప్రభోలాలకు లొంగ కుండా ఓటు హక్కు వినియోగించు కుంటామని విద్యార్ధులచే ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాస్,నగేష్,బాలరాజు, నాగార్జున,స్వాతి, శ్రీనివాస్, శ్రీకాంత్, మాలతి, రాధ, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు అలహరి నరసింహాచార్యులు నాగవల్లీ దళార్చనలు,స్వామివారికి నిత్యపూజలు గావించారు. ప్రాతఃకాల పూజ,అర్చనలనంతరం స్వామివారిని సింధూరంతో అలంకరించి మాన్యు సూక్తం మంత్రంతో అభిషేకం,నాగవల్లి దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఆరగింపు అనంతరం నీరాజనమంత్రపుష్పం, భక్తులకు తీర్ధప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో ముడుంబై అన్వేషకుమారచార్యులు, ఆలయ ఈవో చలపతి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువైద్యశాలకు ఎలక్ట్రికల్ స్టవ్ అందచేత

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బూరుగడ్డ పశువైద్య శాలలో సెమిక్ స్ట్రాలు,ఇంజక్షన్ యొక్క నిడిల్స్ వేడి చేయుటకు ఎలక్ట్రికల్ స్టవ్ అవసరం ఉందని డాక్టర్ ప్రమీల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ దృష్టికి తీసుకవెళ్లడంతో స్పందించిన ఆయన శనివారం పశు వైద్యశాలకు ఎలక్ట్రికల్ స్టవ్‌ను అందచేయడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షంగౌడ్,సోమగాని నాగేశ్వర రావు,జాజుల వీరఖాసీం,కస్తాల వెంకన్న,సోమగాని నరేష్ పాల్గొన్నారు.

# ముగిసిన జాన్‌పహడ్ ఉర్సు ఉత్సవాలు



పాలకవీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జాన్‌పహడ్ దర్గాలో గత రెండు రోజులుగా ఉర్సు ఉత్సవాలు శనివారం మూడవరోజుతో ముగిశాయి. దర్గా ముజావర్ జానీబాబా దర్గాల పవిత్ర దీపాన్ని వెలిగించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. చివరి రోజు సైతం సైదన్న దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అత్యంత భక్తి శ్రద్ధల మధ్య సుదూర ప్రాంతాల నుండి వచ్చిన లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వక్ఫ్‌బోర్డు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో ఉత్సవాలను జరిపింది.

# కేటీఆర్ మహా ధర్నాను విజయవంతం చేయాలి

## మాజీ ఎంపీపీ కరీంపాష



కనగల్,మేజర్‌న్యూస్: రైతుల పక్షాణ కల్వకుంట్ల తారక రామరావుగారు నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్ అందు ఈ నెల 28న చేపట్టే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ కరీంపాష కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసని విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు ఐతగోని యాదయ్యగౌడ్,పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి,నాయకులు కడారి కృష్ణయ్య,సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి,నక్కల రమేష్‌గౌడ్,సిరసాల కిషన్ కుమార్,తదితరులు పాల్గోన్నారు.

# దేవాలయ నిర్మాణంకు మాస్టర్ ప్లాన్

కనగల్,మేజర్‌న్యూస్: మండలంలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మా ఆలయ విస్తరణ అభివృద్దిలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశానుసారం దేవదాయ శాఖ ఇంజనీర్ విభాగం వారు శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని,ఆలయ ప్రాంగణంను సందర్శించారు.దేవాలయ అభివృద్దికి మాస్టర్ ప్లాన్ ద్వార నిర్మాణం చేపట్టనున్నట్లు ఆలయ అధికారులు వివరించారు. కార్యక్రమంలోఇంజనీర్లు శ్రీ వల్లి నాయర్,దుర్గ ప్రసాద్,గణేష్,కిరణ్,ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, మాజీ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి,ఆలయ సిబ్బంది చంద్రయ్య, ఉపేందర్‌రెడ్డి, అంజనేయులు,శ్రీకర్,ధర్మకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం లోని తొమ్మిదవ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. డాక్టర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని, ప్రత్యేకించి దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు తదితర ఆస్పత్రులతో పాటు, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే ఎక్కడైనా ఖాళీలు ఉంటే అవసరమైతే కాంటాక్ట్ పద్ధతిన భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. వివిధ కారణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగులను ప్రభుత్వ వైద్యులు మాత్రమే కాపాడగలరన్నారు. జిల్లాలోని వైద్యులు ఉత్తమమైన సేవలను అందించి ప్రజలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## రోడ్లు భవనాలు సినిమా టోగ్రఫీ శాఖలమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యుల ద్వారా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించినప్పుడే వారితో పాటు, కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో మహిళలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మహిళ శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర పథకాలు కూడా మహిళలకు అందజేస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ పక్కనే 36 కోట్ల రూపాయలతో అదనపు బ్లాకులు నిర్మిస్తున్నామని చెప్పారు. మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలాన్నింటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబాలకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డిఆర్‌డిఏ శేఖర్ రెడ్డి, అడిషనల్ పిడి శారద, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు

## - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## - రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో చండూరు ఆర్డీవో, మునుగోడు రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్డు నెట్వర్క్ అభివృద్ధిలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా భూమిని సేకరించాలని కోరారు. అభివృద్ధి చేసే రోడ్డు నెట్వర్క్ శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో సర్వేనెంబర్ 10, 45, 78, 359 భూములపై సర్వే మ్యాపును రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల రక్షణనే ప్రధానం అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి ప్రజా అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, అందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసుకుంటూ వెళ్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రికవరీ చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో నరేందర్‌లను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలోని 78, 359 సర్వే నెంబర్లలో వున్న భూమిని రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది, ఎంత మిగిలి ఉంది, కబ్జాకు గురైన భూమిని రికవరీ చేసి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణాలన్నీ ఒకే చోట ఉండేలా నిర్మించుకోవడానికి ప్రభుత్వ భూమి అవసరం అన్నారు. అనంతరం సర్వేనెంబర్ 359ని పరిశీలించి కబ్జా అయిన భూమిని రికవరీ చేయాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ సర్వే నెంబర్‌లలో ఉన్న భూములపై సర్వే చేయించి కబ్జాకు గురైన వాటిని రికవరీ చేస్తూనే ఉన్నవాటిని హద్దులు నిర్ణయించి వాటిని కాపాడాలన్నారు. ఆయన వెంట చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి మునుగోడు తహసీల్దార్ ఏమ్.నరేందర్, ఆర్ఐ సట్టు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అద్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జాలమణి యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అన్వర్ జాల మణి పాల్గొన్నారు.

# కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములకు రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి

## పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాదగోని నర్సింహ గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములకు రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలినీ పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాదగోని నర్సింహ గౌడ్ రైతులను కోరారు. శనివారం మండలంలోని పులిపల్పుల గ్రామం రైతు వేదికలో కొత్తగా భూములు కొనుగోలు చేసుకున్న రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి రైతు పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను రైతు వేదికల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులకు లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈర్ల శంకర్, రాంబాబు, నందికొండ సైదిరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.



# కంకణాల ఇంట వివాహ వేడుకకు కేసీఆర్‌కి ఆహ్వానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్-తుర్కయంజాల్ పరిణయ కన్వెన్షన్‌లో ఫిబ్రవరి 2న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చింతపల్లి మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కుమార్తె సౌమ్య అనిల్ వెంకట్ రెడ్డిల వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌తో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి వివాహ శుభలేఖను అందజేశారు. నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి ఉన్నారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలంలోని మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అర్హులందరికీ ఈ సంక్షేమ పథకాలు అంది ఎలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, మార్గదర్శకాలు అనుకూలంగా చుడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూషోల్లా శ్రీనివాస్ సొంత నిధులతో 1 లక్ష 20వేల రూపాయలతో120 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మాదిగ సంకకు డప్పేసుకొని తరలి రావాలి

### – ఎమ్మార్పియస్ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని డిమాండ్‌తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సన్నాహాక ప్రదర్శన ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగబోతుందని ఈ ప్రదర్శన జయప్రదం కోసం గ్రామ గ్రామాన తరలి రావాలనే పిలుపుతో ఆత్మకూర్ (యం) మండలం సింగారం గ్రామం లో ఎమ్మార్పియస్ యం యస్ పీ డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది. లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని మాదిగల శక్తిని చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కో ఆర్డినేటర్ మందుల లింగ స్వామి మాదిగ, మాజీ సర్పంచ్ జామ యాదయ్య మాదిగ, మండల నాయకులు మందుల విజయ్ మాదిగ, సీనియర్ నాయకులు మందుల ఇసాక్ మాదిగ, మందుల కృష్ణ మాదిగ, మందుల మహిపాల్ మాదిగ, జామ కరుణాకర్ మాదిగ, మందుల ఆశీర్వాదం మాదిగ, మందుల సాగర్ మాదిగ, మందుల స్వామి మాదిగ, మందుల రాజు మాదిగ, మందుల కృష్ణంరాజు మాదిగ, మందుల అమరేందర్ మాదిగ, మందుల మాధవ్ మాదిగ, మందుల లక్ష్మయ్య మాదిగ, మందుల వీరయ్య మాదిగ, మందుల వెంకటయ్య మాదిగ, మందుల శ్రీధర్ మాదిగ, జామ సుధాకర్ మాదిగ, జామ ప్రవీణ్ మాదిగ, మందుల శ్రీను మాదిగ, మందుల కృష్ణయ్య మాదిగ, మందుల బిక్షపతి మాదిగ, మందుల రామప్పమాదిగ, జామ దుర్గాప్రసాద్ మాదిగ, రాములు మాదిగ, శ్రీను మాదిగ, యాదయ్య మాదిగ పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డి ఆరేండ్లు కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణకు ఏం చేశారు ?

### – భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గత పదేళ్లు కేంద్రమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చావు..? తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా కొత్త ప్రాజెక్టు తీసుకువచ్చారా..? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక దిగ్గజాల ముందు ఉంచి రూ. లక్ష 79 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తే కిషన్ రెడ్డికి ఏం నొప్పి అని విమర్శించారు. బీఆర్ఎస్ పాటనే కిషన్‌రెడ్డి పాడుతున్నారన్నారు. రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాని మీరు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తారా? అని మండిపడ్డారు. "దావోస్‌కు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పెట్టుబడుల కోసం వెళ్లలేదా? బీజేపీ ముఖ్యమంత్రులతో పోటీ పడి కంపెనీలను ఆకట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చారు.. తన ప్రసంగంతో పెట్టుబడి దారులను సీఎం రేవంత్ రెడ్డి ఆకట్టుకున్నారు.. సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్‌కు పెట్టుబడిదారులు ఫిదా అయ్యారు.. దావోస్ నుంచి తీసుకువచ్చిన పెట్టుబడులను చూసి కిషన్ రెడ్డి గర్వించాలి.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు కేంద్రం సహకరించాల్సింది పోయి విమర్శలా? కిషన్ రెడ్డి శాపనార్థాలు పెట్టేలా మాట్లాడటం సరైనది కాదు.. చేతనైతే రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు తీసుకురావాలి.. పేదలకు ఉపయోగపడే ఒక్క పథకమైనా బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకువచ్చిందా? ఎక్కడైనా రైతు రుణమాఫీ చేశారా? కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు.. పేదల కోసం పథకాలు ప్రవేశపెట్టింది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వాలే.. అని బర్రె జహంగీర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చేసిన కృషిని విమర్శిస్తున్న కిషన్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.



# ప్రమోద్ కుమార్‌ను పరామర్శించిన రాజగోపాల్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్‌ని మునుగోడు శాసనసభ్యులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీనా నగర్‌లోని వారి స్వగృహంలో పరామర్శించడం జరిగింది అంతకుముందు వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన మృతి చెందిన పోత్నక్ రోజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. వారి కుమారులు కుటుంబ సభ్యులను పరామర్శించి మరియు క్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ప్రమోద్ కుమార్‌కి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుటుంబానికి మరి సతీమణి మృతి తీరని లోటు అని ఎవరూ పూడ్చలేనిదని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పార్టీ కుటుంబమంతా వారికి అండదండగా ఉంటామని అన్నారు అంతకుముందు ఉదయం ప్రమోద్ కుమార్‌ని రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పరామర్శించి రోజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్, వడిచెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్, ఈరపాక నరసింహ, పడిగల రేణుకా ప్రదీప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుర్పంగ చందు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువతకు స్ఫూర్తి

### – కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డు నందుగల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై ఆవిష్కరణ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆయా వార్డు కౌన్సిలర్లు, ఉడుగు రమేష్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, పబ్బు రాజు, ఎర్రోజు యజ్ఞమాచారి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# రాయల్ యూత్ భవనాన్ని ప్రారంభించిన రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారుగడ్డ నందు గల రాయల్ యూత్ భవనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పేద ప్రజలకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, చిక్క నరసింహ, బొంగు జంగయ్య, ఎండి హన్ను బాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్, బిజెపి పార్టీలు అడ్డుపడుతున్నవి

### దాసరి శ్రీను



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : లబ్దిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలలో గొడవలు చేయిస్తున్నది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను ఆగ్రహించారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల తర్వాత గ్రామ సభలు జరుగుతుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై కావాలని కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం తగ్గదని హితవు పలికారు.అది కూడా బీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. మందుల సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని, అది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా బి.ఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే పై, కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని హెచ్చరించినారు.

# గురుకులాన్ని సందర్శించిన ఐఏఎస్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఐఏఎస్ హాస్టల్ నిద్రలో భాగంగా మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్‌మెంట్ డిప్యూటి సెక్రటరీ సిహెచ్ ప్రియాంక సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గిరిజన గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి సందర్శించి, విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాన్ని సందర్శించినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు పోషకాలతో కూడిన ఆహారం అందించడం లక్ష్యంగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్టడీఅవర్ పరిశీలించి వారి పాఠ్యపుస్తకాలలోని ప్రశ్నలను అడిగి వారి ద్వారా వచ్చిన సమాధానాలతో ఆమె ప్రశంసించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్య ముఖ్యమైనది, విద్యార్థులు ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దుర్గాభవాని, ఉపాధ్యాయులు సుజాత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపట్ల జాగ్రతవహించాలి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : క్షయ వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండి, తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా త్వరగా కోలుకోవచ్చని డాక్టర్ శివప్రసాద్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 20వ వార్డు జమ్మిగడ్డలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు దగ్గు, జ్వరం, ఆకలిలేకపోవడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. మందులు సకాలంలో వాడితే క్షయవ్యాధి నుంచి త్వరగా కోలుకోవచ్చన్నారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, ఎల్‌టి సుష్మ, సూపర్‌వైజర్ ఏకస్వామి, ఏఎన్ఎం సువర్ణ, ఆశ వర్కర్లు ఉమా, రంజిత, బైనబాయ్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆయమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు విరమణ ఉండదు

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రజాసేవకి విరమణ ఉండదని, పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం నేటితో ముగుస్తున్న సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని, గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా పనిచేశారని కితాబు ఇచ్చారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ప్రజాసేవకు విరమణ ఉండదు అని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

***6 కోట్లతో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయానికి శంకుస్థాపన***

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి మంజూరైన ఆరు కోట్ల రూపాయలతో చేపట్టిన భవనానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. భవనాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తిరుపతమ్మ, ఎస్కే బషీర్, మాజీ సర్పంచులు వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

### సాగునీటి కోసం..

# కళ్లకు గంతలు కట్టుకొని రైతుల నిరసన

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద రైతులు సాగునీటి కోసం శనివారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. రాజపేట మండలానికి సాగునీరు అందించాలని నినాదాలు చేశారు. గత వారం రోజులుగా మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులు నింపాలని, రైతులు జేఏసీగా ఏర్పడి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వారం రోజులుగా సాగునీటి కోసం నిరసన కార్యక్రమం చేపడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, సాగు నీటిని అందించి పంటలు కాపాడకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన జేఏసీ మండల కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, చిగుళ్ల వీరయ్య, నాగపురి పుల్లయ్య, సీతారాములు, వెంకటేశం, కృష్ణ, నరసయ్య, రాజనర్సు మరియు రైతులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఎలక్టోరల్ అవార్డు అందుకున్న రాజశేఖర్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సుధాగాని రాజశేఖర్, ఎన్నికల విధి నిర్వహణలో కంప్యూటర్ ఆపరేటర్‌గా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు, ఉత్తమ ఎలక్టోరల్ అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఈ అవార్డు బాధ్యతలను పెంచిందన్నారు.

# వీరశైవ లింగాయత్‌లకు అన్ని విధాలుగా న్యాయం చేస్తాం

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వీరశైవ లింగాయత్ కులస్తులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే నివాసంలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఆయనను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీరశైవ లింగాయత్లకు అన్ని కులాలతో పాటు వారికి కూడా ప్రభుత్వం నుంచి సహకారం వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. బసవేశ్వర విగ్రహం ఏర్పాటుకు రాయిగిరి నుండి యాదగిరిగుట్ట వరకు ఎక్కడో ఒకచోట స్థలం పరిశీలించి వారికి కేటాయించేందుకు కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్టలో వీరశైవ లింగాయతుల సత్రం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించేందుకు కూడా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయతులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు తమను బిసి నుండి ఓబిసి గ్రూపులోకి మార్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో...వీరశైవ లింగాయత్ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్, గౌరవ అధ్యక్షులు కడపల్ల సాంబయ్య, అధ్యక్షులు ఒలుగు అడివప్ప, కార్యదర్శి ఇమ్మిడి భద్రప్ప, కోశాధికారి సంకూరి వీర కుమార్, మండల అధ్యక్షులు కొన్నే రమేష్, మండల వారి లింగాయతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల చివరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో పలు సమస్యలను మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే వాటిని అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తారమన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వాటర్ సమస్య పారిశుధ్యం పైన ఎప్పటికప్పుడు, సందర్శించడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గుట్ట పట్టణంలోని మూడవ వార్డులో గుంతను పూడ్చివేయాలని అధికారులకు తెలిపారు. తదుపరి కార్యచరణ వసతుల కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో వచ్చే ఎలక్షన్స్ వరకు ఇప్పుడున్న కౌన్సిలర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పాతగుట్ట, యాదగిరి పల్లి, అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాదగిరిగుట్టలో మూడు చెరువులను నింపడం, ఎండాకాలం నీళ్ల ఎద్దడి రాకుండా, మిషన్ భగీరథ కోసం. 210 కోట్ల తో నూతంగా పైప్ లైన్ వేయడం ద్వారా, మార్చ్, ఏప్రిల్ వరకు, నీళ్లు వస్తాయన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ నూతన భవనం నిర్మాణం కాబోతుందిన్నారు. గాంధీ నగర్ నుండి యాదగిరిపల్లి వరకు రోడ్డు నిర్మాణం అవుతుందన్నరు. 26 జనవరి సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలను, ప్రతి మండలంలో ఒక గ్రామాన్నికి ఎంపిక చేసి యూనిట్ గా పథకాలను అందజేస్తామన్నారు.

# డప్పు ప్రదర్శనను జయప్రదం చేయండి

మోత్కూర్, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రేపు 27న ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరు కాబోయే లక్ష డప్పులు వేల గొంతుల జిల్లా స్థాయి డప్పు ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర నాయకుడు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, లక్ష డప్పుల వేల గొంతుల కళానేతల జిల్లా అధ్యక్షుడు మీసాల గణేష్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ తో మందకృష్ణ మాదిగ నాయకత్వం లో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని భువనగిరిలో జిల్లాస్థాయి సన్నాహక ప్రదర్శన జరగబోతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. గ్రామ గ్రామాన తరలిరావాలని పిలుపుతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కోఆర్డినేటర్ కూరెళ్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు పల్లె భిక్షం, మెంట నర్సింహ, మెంట నగేష్, గోపాల్ దాస్ యాదగిరి, గజ్జెలి వినోద్, మెంట పక్కీర్, కూరెళ్ళ రమేష్, మెంట సురేష్, ఆరూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల లబ్ధి కోసమే

## పథకాల పేరుతో ప్రజలను గందరగోళం చేస్తున్న ప్రభుత్వం

మోత్కూర్, మేజర్ న్యూస్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు, ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించి, అధికారులు సర్వే చేసి గ్రామ సభల్లో పెట్టిన లబ్దిదారుల జాబితాల్లో అనర్హుల పేర్లే ఎక్కువగా ఉండి, అర్హులైన వారి పేర్లు లేకపోవడం వల్ల ఎంతోమంది అర్హులైన పేదలు ఆందోళనలకు గురివుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో పకడ్బందిగా అధికారులు ఇంటింటికి తిరిగి సర్వే చేసిన తరువాత కూడ ఇండ్లు, రేషన్ కార్డులు లేని అర్హులైన వారి పేర్లు జాబితాల్లో లేకపోవడం గందరగోళానికి దారితీస్తుందని అన్నారు. స్థానిక ఎన్నికల లబ్ధి కోసం పథకాల పేరుతో గ్రామ సభల్లో ప్రచార ఆర్బటమే తప్ప అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని అన్నారు. ఇప్పటికయినా అధికారులు, ప్రభుత్వం స్పందించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సెక్రెడ్ హార్ట్ విద్యార్థులకు సిల్వర్ మెడల్స్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గజ్వేల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కేలో ఇండియా ఫుట్ బాలు పోటీలలో చక్కటి క్రీడా ప్రతిభ కనబరిచిన స్థానిక సెక్రెడ్ హార్ట్ స్కూల్‌కి చెందిన విద్యార్థులు వర్షిణి, నికిత సిల్వర్ మెడల్స్‌ను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తానయ్య శనివారం తెలిపారు. ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి 1000 రూపాయల నగదు బహుమతిని హైదరాబాద్ క్లబ్ వారు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ, పీఈటీలు ఎం యాదయ్య, ఎండి చాంద్ పాషా తోపాటు ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

# అంబేద్కర్ చిత్రపటం లేకుండా జెండా ఎగరవేస్తే చర్యలు తీసుకోవాలి

మోత్కూర్, మేజర్ న్యూస్: రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా జెండా ఎగరవేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, వివిధ సాంఘిక, సేవ, తదితర సంఘాల తో పాటు, రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు అంబేద్కర్ ఫోటో లేకుండా ఎవరి ఇష్టం ఉన్నట్లు వారు జాతీయ జెండాలు ఎగరవేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మంద కృష్ణ మాదిగను కలిసిన చింతాబాబు మాదిగ

కోదాడ, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దక్షిణ తెలంగాణ ఎంఆర్పీఎస్ అధ్యక్షులు చింతాబాబు పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేటలో మందకృష్ణ మాదిగను తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగతో కలిసి తమ మద్దతును తెలిపారు. మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వాల కళ్ళు తెరిపించి సభను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోటోకు చాలా విలువైంది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో




ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఓటర్ల దినోత్సవం" కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని, 18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఎన్నికల్లో నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని, మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని అన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిచేత ఓటు హక్కు కలిగి ఉంటామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండలం కురుమ సంఘం అధ్యక్షుడిగా కుండే సత్తయ్య ఎన్నిక

- కురుమ సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు పై 11ఓట్ల మెజారిటీతో ఘనవిజయం
- కుండే సత్తయ్యకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



మునుగోడు, మేజర్న్యూస్ : మునుగోడు నియోజవర్గం గట్టుప్పల్ మండలంలో కురుమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక కోసం ఇటీవల ప్రత్యక్షంగా ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను శనివారం ప్రకటించగా ఘట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన కుండే సత్తయ్య తన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అనుచరుడు అయిన కుండే వెంకటేష్ మీద 11ఓట్ల మెజారిటీతో మండల అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా పలువురు కురుమ సంఘం నాయకులు కుండె సత్తయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల కురుమ సంఘాల అభివృద్ధికి తోడ్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కురుమలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేలా కుల అభివృద్ధికి తాను ఎల్లవేళ లా అండగా ఉండే విదంగా కృషి చేస్తానన్నారు. కురుమలకు, కురుమ సంఘాలకు అన్నివిధాలుగా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కురుమ సంఘం మండల అధ్యక్షుడుగా ఎన్నికైన కుండె సత్తయ్యకు నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు అభినందలు తెలిపారు.

# దేశ భవిష్యత్తు ఓటరు చేతుల్లో ఉంది

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు

భువనగిరి, మేజర్న్యూస్ : దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని, జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుండి భువనగిరి బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు, విద్యార్థులు పాల్గొని ప్లా కార్డులు చేతబట్టి మన ఓటు – మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు,దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది.ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం,ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు.ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు,అని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని, ఆన్లైన్లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబా టులో ఓటు హక్కును అందరికీ




చేరువ ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు. ఓటరు నమోదు మరియు ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా కలెక్టరు చేతుల మీదుగా అవార్డులు ఇవ్వడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,రెవిన్యూ అదనపు కలెక్టరు వీరా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణా రెడ్డి, ఎంపీడీవో నవీన్ కుమార్ వివిధ శాఖల అధికారులు,పట్టణ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

భువనగిరి, మేజర్న్యూస్ : కాంగ్రెస్ నాయకులు హేరే కార్ శ్రీను ముద్రించిన2025 క్యాలెండర్ను యువ నాయకుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, వైసిటి కౌన్సిలర్ సీసా కృష్ణ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు పులిగిల్ల బాలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నం శ్రీను, ఎం.డి కరీం, సుబ్బురు సిద్దేశ్, మల్లికార్జున్ రెడ్డి, సిల్వర్ నర్సింగ్ రావు, పిట్టల శేఖర్, గాజుల కృష్ణ, సాయి నరసింహ, ఉమేష్, జానీ, శ్రీను, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

